క్లుప్తంగా

ప్రత్యేక పూజలు



ప్రాకారోత్సవంలో శ్రీ పద్మావతి మాత

కడప కల్చరల్ : తిరుమలకు తొలిగడపగా భావిస్తున్న దేవునికడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ పద్మావతి మాతకు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన ఉత్తర నక్షత్రం సందర్భంగా అమ్మవారికి ఆలయ ప్రాంగణంలో స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కనుల పండువగా అలంకారం చేశారు. పల్లకీపై కొలువుదీర్చి ఆలయ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో అమ్మవారికి ప్రాకార ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు భక్తులకు హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

క్రీడాకారులకు అభినందన

కడప ఎడ్యుకేషన్ : వైఎస్సార్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలలో కడప జయగనర్‌కాలనీ జెడ్పీ బాలికల హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి వారి విభాగాలలో ప్రథమస్థానంలో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి బుధవారం తెలిపారు. పోటీల్లో రాణించి మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించిన 10వ తరగతికి చెందిన లక్ష్మి, 8వ తరగతికి చెందిన జోషికలను అభినందించారు.

నూతన నియామకం

కడప వైఎస్సార్ సర్కిల్ : ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా వై. హరి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దిలేటి, జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా చంద్ర, పుల్లయ్యతోపాటు పలువురిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

అత్యుత్తమ దినచర్యలతో ఆరోగ్యం పదిలం

వైవీయూ : సంప్రదాయబద్ధమైన అత్యుత్తమ దినచర్యలు మానవులను ఆరోగ్యవంతులుగా చేస్తాయని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం వైవీయూలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈషా ఫౌండేషన్ సహకారంతో 'మానసిక వికాసం కోసం యోగ' అన్న అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మానవ మానసిక అభివృద్ధికి తోడ్పడే యోగా ప్రతి ఒక్కరి దినచర్య కావాలని సూచించారు. ఒత్తిడి ప్రపంచంలో ఉపశమనం యోగా అన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజూ యోగ చేయడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా అందమైన శరీరాన్ని కూడా పొందవచ్చన్నారు. డా. కె. శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం యోగా శిక్షకుడు హర్షవర్ధన్, షణ్ముఖంలు విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

కమలాపురం : ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏఎస్ఓ ఇర్షాద్‌బేగం తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈవీఎంలోని కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌లను ఏర్పాటు చేసి ఓటు వేయించి అవగాహన కల్పించారు. ఓటరు వేసే ఓటు ఎవరికి పడుతుందో వీవీ ప్యాట్‌లో కనిపించడాన్ని ఓటరుకు అవగాహన కల్పించారు. భూ రీసర్వే డీటీ శ్రీకాంత్, వీఆర్ఏ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసం టీడీపీ అగచాట్లు

చింతకొమ్మదిన్నె : ఇటీవల చింతకొమ్మదిన్నె మండలంలో వైఎస్సార్ సీపీ నుంచి పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకున్నట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీలో గతంలో ఉన్నవారికే పచ్చ కండువాలు వేసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నట్లు తప్పుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఇటీవల ఆజాద్‌నగర్ ఇప్పపెంట, రసూల్‌పల్లి గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలోకి వెళ్లినట్లు వచ్చిన కథనాలను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల యూత్ కన్వీనర్ గజ్జలఈశ్వర్‌రెడ్డి, ఎస్సీసెల్ కన్వీనర్ చిన్న సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదుకు ఈనెల 9 చివరి తేదీ

కమలాపురం : ఓటు నమోదుకు ఈనెల 9వ తేదీ చివరి రోజు అని, అర్హత ఉన్న వారందరూ తప్పని సరిగా నమోదు చేసుకోవాలని ఆర్‌ఓ చంద్రమోహన్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు నమోదుపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్



వైవీయూ: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ, అధ్యాపకులు



ఏఎఫ్‌యూ: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వీసీ, అధ్యాపకులు



కడప కోటిరెడ్డిసర్కిల్ : నివాళి అర్పిస్తున్న ఏపీ రాష్ట్ర మాలమహానాడు నాయకులు

వైవీయూ : భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి, ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం వైవీయూలో అంబేడ్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఎంతో దూరదృష్టితో రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న అంబేడ్కర్ ఒక విజ్ఞాన సంపుటి అన్నారు. ఆయన మార్గాన్ని అనుసరించడమే మనం ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చల్లపల్లి స్వరూపారాణి, సభకు అధ్యక్షత వహించిన ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ డైరెక్టర్ ఆచార్య ఎం.ఎం. వినోదిని అంబేడ్కర్ సేవలను కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఆచార్య కె.గంగయ్య, పాలకమండలి సభ్యురాలు ఆచార్య చంద్రమతీశంకర్, ఆచార్య ఏజీ దాము, డా. ఆర్.సతీష్‌బాబు, జిల్లా టూరిజం విశ్రాంత అధికారి జి. గోపాల్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యురాలు డా. మాదక్క, ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ సభ్యులు ఆచార్య వరప్రభాకర్, సహ ఆచార్యులు డా. మమతకుమారి, డా. గణేష్‌నాయక్, ఆచార్య వై. సుబ్బరాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎఫ్‌యూలో...

ఏఎఫ్‌యూ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో బుధవారం డా. బి.ఆర్. అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బానోతు ఆంజనేయప్రసాద్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బాబా సాహెబ్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషిచేసిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి, నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్ మనోహర్‌రావు, వివిధ విభాగాల కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడప వైఎస్ఆర్ సర్కిల్ : దేశంలో అసమానతలు లేని సమాజం కోసం పోరాడినప్పుడే డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి అని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి మునెయ్య, సీపీఐ నాయకులు కెసీ బాదుల్లా, సుబ్రమణ్యం, వలరాజు తదిరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ , నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఎంఆర్ నాయక్ పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్ : ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ బుధవారం కడప ఆర్ఎస్‌వైఎఫ్ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేంద్ర, నగర నాయకులు అశోక్‌రెడ్డి, చరణ్, వంశీ పాల్గొన్నారు.

■ మహనీయుడు అంబేడ్కర్ అని బహుజన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరికొండయ్య అన్నారు. బుధవారం కడప బీటీఏ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీటీఏ నాయకులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్‌యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతిని కడప నగరంలోని పద్మశ్రీ ఒకేషన్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు రిజ్వాన్, జగదీష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కడప కోటిరెడ్డిసర్కిల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు పలు సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మాలమహానాడు (జాకట విజయ్‌శేఖర్ వర్గం) ప్రతినిధులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షులు ఇల్లూరు సురేష్, నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజు, మహిళా అధ్యక్షురాలు మణి, శిరీష, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

■ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆరీఫుల్లా, ప్రసాద్‌గౌడ్, సురేష్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

■ సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు బాదుల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, ఇన్సాఫ్ నాయకులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కలల సాకారానికి కృషి

కడప సెవెన్‌రోడ్స్ : అంబేడ్కర్ కన్న కలలు సాకారం చేసేందుకు కృషి చేస్తామని ఏపీ దళితమిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కె.రామాంజనేయులు అన్నారు. దళిత మిత్ర సంఘం యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కడప తిలక్‌నగర్‌లోని యశ్వంతి పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

ఎమ్మార్పీ ఆధ్వర్యంలో..

మహాజన రాజ్యంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంగటి మనోహర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, రాయలసీమ ఎస్సీ ఎస్టీ మానవ హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షులు జేవీరమణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

కడప కార్పొరేషన్ : భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా కొత్త కలెక్టరేట్‌లోని ఆయన విగ్రహానికి బేడ, బుడగజంగం హక్కుల పోరాట సమితి నాయకులు పస్తం అంజి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు నటరాజు, కే. లక్ష్మయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.



కడప ఎడ్యుకేషన్: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న ఆర్ఎస్‌వైఎఫ్ నాయకులు



కడప సెవెన్‌రోడ్స్ : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



డీఈఓకు వినతిపత్రాన్ని ఇస్తున్న ఎస్టీయూ నాయకులు

కడప ఎడ్యుకేషన్ : పాఠశాలల, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయిశ్రీనివాస్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రాఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఈ విషయాలపై డీఈఓ రాఘవరెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలను సాధించాలనే ఉద్దేశంతో విడుదల చేసిన ప్రత్యేక కార్యాచరణను స్వాగతిస్తున్నామన్నారు. కానీ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆదివారం రోజున ఉన్న కార్యాచరణను రద్దు చేయాలన్నారు. వెంటనే స్కూల్, కాంప్లెక్స్ నిధులను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, ఇలియాస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో పెంచాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ స్వరూపరాణి

వైవీయూ : బాల్య దశ నుంచి పిల్లలను నైతిక విలువలతో పెంచడం ద్వారా మహిళలపై దాడులను నిర్మూలించవచ్చని గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూపరాణి తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ మార్గదర్శకం మేరకు ఈనెల 4 తేదీ నుంచి 9వ తేదీ వరకు 'సెక్సువల్ అరాస్మెంట్ ప్రివెన్షన్ వీక్‌లో భాగంగా వైవీయు జాతీయ సేవా పథకం 5, ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో 'మహిళలపై లైంగిక వేధింపులు– ఒక అధ్యయనం' పైన ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. కీలక ఉపన్యాసకురాలుగా హాజరైన స్వరూపారాణి మాట్లాడుతూ విద్యార్థినిలు చైతన్యవంతంగా ఉంటూ లైంగిక వేధింపులు ఎదుర్కోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ –5 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆచార్య అనిత అధ్యక్షత వహించి మాట్లాడుతూ జెండర్ సెన్సిటైజేషన్ పై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ వైవీయు సమన్వయకర్త డాక్టర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ లైంగిక వేధింపులు సమాజ ప్రగతికి అవరోధాలన్నారు. ముఖ్యంగా యువకులు మహిళల పట్ల గౌరవంతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ ప్రతినిధులు డా.రమేష్, డాక్టర్ వర ప్రభాకర్, సరళ, రుక్సానా, ఎస్ సుమలత, సహ ఆచార్యులు టి సుదర్శన్ రెడ్డి, డాక్టర్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జువారి డీఏవీ విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఎర్రగుంట్ల : విజయవాడలోని ఎన్‌టీటీపీఎస్ డీఏవీ స్కూల్ నందు జరిగిన డీఏవీ నేషనల్ స్పోర్ట్స్ క్లస్టర్ స్థాయిలో రాష్ట్రస్థాయి పోటీలకు జువారి డీఏవీ స్కూల్ విద్యార్థులు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ ఎవీజీఎస్ నాయుడు బుధవారం తెలిపారు. ఈనెల 9,10 తేదీలలో హైదరాబాద్‌లోని సఫిల్ గూడ్ డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించనున్న కబడ్డీ, చెస్, బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొంటారన్నారు. విద్యార్థు లను జవారి సంస్థ ఐఎంసీ జీఎస్‌బీ రావ్, మేనేజర్ వసంతరామన్, సీనియర్ మేనేజర్ ఫణికుమార్, డీఏవీ రిజనల్ అధికారి శేషాద్రి, ఉపాధ్యాయులు అభినందించారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

కమలాపురం : తమ పరిధిలోని వనరులను వినియోగించుకుని పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీఓ జ్యోతి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఉన్న స్థానిక వనరులను వినియోగించుకుని సంపద సృష్టించి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆస్తి, నీటి పన్నులు, వీధి దీపాలు, డ్రైనేజ్ పన్నులే కాకుండా వ్యాపార దుకాణాల లైసెన్స్‌లు, లేఔట్ అప్రూవల్, సెల్ టవర్లు తదితర వాటిపై దృష్టి సారించి పంచాయతీ ఆదాయాన్ని పెంచాలన్నారు. అనంతరం ఆర్‌పీలు పంచాయతీల విధులపై శిక్షణ నిచ్చారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ శారదారెడ్డి, సెక్రటరీలు, డీఏలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

వేంపల్లె : స్థానిక జిల్లా పరిషత్‌బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శివమునెమ్మ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ గతనెల 10, 11, 12వ తేదీలలో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో తమ విద్యార్థి డి.శ్రావణ్ కుమార్ జాతీయస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈనెల 16 నుంచి 21వ తేదీవరకు ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. తదితర ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

ముగిసిన ప్రజా వేదిక

వీరపునాయునిపల్లె : 2022 ఏప్రిల్ నుంచి మార్చి 2023 వరకు మండలంలోని 22 పంచాయతీల్లో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన రూ.9కోట్ల50లక్షల పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం డ్వామా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరత్న ఆధ్వర్యంలో ప్రజావేదిక జరిగింది. గ్రామాల వారిగా డీఆర్పీలు నిర్వహించిన తనిఖీ వివరాలను చదివి వినిపించారు. మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలని అంతే కాకుండా అన్ని గ్రామాల్లో పనులు సవ్యంగా జరిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా



రత్న సభాపతి వీధిలో సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను నేరుగా చేరవేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక 9వ డివిజన్ రత్నసభాపతి వీధిలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాలను పొందడానికి ప్రజలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారన్నారు. సీఎం వైఎస్ జగన్ తెచ్చిన వార్డు, సచివాలయ వ్యవస్థ ద్వారా ఆ పథకాలన్నీ ఇంటి ముంగిటకే వస్తున్నాయన్నారు. పింఛన్, అమ్మ ఒడి, చేయూత, ఆసరా, ఇంటి స్థలం ఇలా ఏ పథకానికి నయాపైసా లంచం ఇవ్వనవసరం లేకుండా మంజూరు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా కోవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్పిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. 9వ డివిజన్‌లో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ప్రజలకు రూ.15.70 కోట్ల లబ్ధి చేకూరిందని, రూ.6.50కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ అధ్యక్షుడు తోటక్రిష్ణ, కన్వీనర్ మల్లికార్జున, 9వ డివిజన్ ఇన్‌చార్జి మల్లికార్జున కిరణ్, ఎన్. సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, గురివిరెడ్డి, మురళీ, సుబ్బయ్య, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బాబు భవిష్యత్‌కే గ్యారెంటీ లేదు..

చంద్రబాబు భవిష్యత్‌కే గ్యారెంటీ లేదని, ఆయన ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ అని కార్యక్రమాలు నిర్వహించడం హాస్యాస్పదమని ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా అన్నారు. కడప నగరం 24వ డివిజన్‌లోని కో ఆపరేటివ్ కాలనీలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ జెండాను, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ పులి సునీల్, జేసీఎస్ అధ్యక్షుడు పి. జయచంద్రారెడ్డి, కన్వీనర్ రామలక్ష్మణ్‌రెడ్డి, 24వ డివిజన్ కార్పొరేటర్ ఎం. ప్రమీలరాణి, నాయకులు సీహెచ్ వినోద్, సంజీవరాయుడు, మేసా ప్రసాద్, సుశీలమ్మ, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మళ్లీ రావాలి

నవరత్న పథకాలు కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని 20వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్లు అందజేశారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. రెండు ప్రభుత్వాలకు ప్రజలు ఇచ్చే మార్కులను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

చింతకొమ్మదిన్నె : తుపాన్ వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని దెబ్బతిన్న అరటి, బొప్పాయి, తమలపాకు తోటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం దెబ్బతిన్న పంటలకు చెందిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.

అంగవైకల్యం శరీరానికే గానీ మనసుకు కాదు

వల్లూరు : అంగ వైకల్యం అనేది శరీరానికే గానీ మనసుకు సంబంధించినది కాదని, దివ్యాంగుల్లో కూడా ఒక్కొక్కరిలో ఒక్కో రకమైన ప్రతిభ దాగివుంటుందని ఎంఈఓ – 2 విజయారెడ్డి తెలిపారు. వల్లూరులోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గన్న ఆయన మాట్లాడారు. వల్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు విద్యావతి మాట్లాడుతూ ప్రభు త్వం భవిత కేంద్రాల ద్వారా పిల్లలకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలను సమకూరుస్తోందని, ప్రతి బుధవారం ఫిజియో థెరపీ సేవలను అందిస్తోందన్నారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి బహుమతులను అందచేశారు. ఐఈఆర్‌పీలు లక్ష్మీ ప్రసన్న, అలివేలమ్మ, సీజీవీ నిర్మల జ్యోతి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అభివృద్ధి పనులకు పెద్దపీట



చిన్నపురెడ్డిపల్లెలో మహిళలతో భూమిపూజ చేయిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి పనులకు పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కోగటం సచివాలయ పరిధిలోని కోగటం, చిన్నపురెడ్డి గ్రామాల్లో 2.70 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రధాన రోడ్డు, డ్రైన్స్ నిర్మాణ పనులకు ఆయన మాజీ సర్పంచ్ కరుణ్‌రెడ్డితో కలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోగటం గ్రామం అభివృద్ధి పనులకు నోచుకోకుండా ఉందని, గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కరుణ్‌రెడ్డి, తాను సీఎం జగనన్న దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్పందించిన సీఎం తక్షణం అభివృద్ధి పనులకు రూ.2.70 కోట్లు మంజూరు చేశారన్నారు. ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఈ గ్రామాల ప్రజలు రోడ్లు, డ్రైన్స్ అడిగారని తాము సీ ఎంకు విన్నవించామన్నారు. కేవలం మూడు నెలల వ్యవధిలోనే మంజూరు, టెండర్లు, పనులు ప్రారంభం అయ్యాయన్నారు. నెలో రోజుల్లో ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. అలాగే ముస్లింలు షాదిఖానా, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అడిగారని, రూ.60 లక్షల వ్యయంతో దానిని కూడా త్వరలోనే నిర్మిస్తామన్నారు. టెండర్లు పూర్తి అయ్యాయని, త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా కోగటం గ్రామం అంతా డ్రైన్స్ నిర్మిస్తున్నామని, అడిగిన తక్షణం నిధులు మంజూరు చేసిన సీఎం జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం చిన్నపురెడ్డిపల్లెలో రోడ్డు కావాలని కోరిన మహిళలతోనే రోడ్డు పనులకు భూమిపూజ చేయించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పుల్లారెడ్డి, జడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ భాస్కర్, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, నిఖిల్‌రెడ్డి, సత్యంరెడ్డి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

దూరదృష్టి కలిగిన వ్యక్తి వైఎస్ జగన్

వీరపునాయునిపల్లె : ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డి దూరదృష్టి కలిగిన వ్యక్తి అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి మైసూరారెడ్డి చేపట్టిన ఉద్యమాల ద్వారా గాలేరు నగరి సుజల ప్రవంతి పథకంలో భాగంగా సర్వరాయ సాగర్ ప్రాజెక్టుకు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భూమి పూజ చేశారు. అయితే తదుపరి ముఖ్యమంత్రులు పట్టించుకోలేదన్నారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పనులు ప్రారంభమయ్యాయన్నారు. రాజశేఖర్‌రెడ్డి పనులు ప్రారంభిస్తే ఆయన కుమారుడు పూర్తి చేయడం జరుగుతోందన్నారు. గాలేరే-నగరి సుజల ప్రవంతి పథకంలో మూడు జిల్లాలకు 2.80 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ప్రణాళికల్లో పేర్కొంటే అందులో ఒక్క కమలాపురం తాలూకాకు 80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. ఈనెల 10వ తేదీన చెన్నూరు మండలం కొండపేట వంతెన వద్ద జరగబోవు సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, గడ్డంవారి సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సు యాత్రకు తరలిరావాలి

పెండ్లిమర్రి : ఈనెల 10వ తేదీన చెన్నూరులో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి పెద్ద ఎత్తును ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పెండ్లిమర్రిలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని మారుమూల ప్రాంతాలనుంచి ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవతం చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రోకార్పోరేషన్ డైరెక్టర్ చావలి శివ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచ్ నాగమల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.